# అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల విడుదల -- రైతులతో కలిసి చద్దన్నం చేసిన ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్





గూడూరు, పెన్ పవర్, మార్చి,13: అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ 3వ విడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ పోటుపాలెం గ్రామంలో పొలాల్లో పనిచేస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులతో కలిసి చద్దన్నం తింటూ ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తరువాత గూడూరు పట్టణంలోని షాది మంజిల్‌లో రైతులతో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో 22,217 రైతు కుటుంబాలకు రూ.12.54 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. మండలాల వారీగా గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో వేలాది మంది రైతులకు ఈ పథకం ద్వారా నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ పనిముట్లు, డ్రోన్‌లు సబ్సిడీతో అందించామని, దిత్వా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు వరి విత్తనాలు కూడా పంపిణీ చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.

# ఆత్మకూరులో అన్నదాత సుఖీభవ కార్యక్రమం



ఆత్మకూరు పెన్ పవర్ మార్చి 13. ఆత్మకూరులో మార్కెటింగ్ కమిటీ వద్ద అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... కార్యక్రమాన్ని ఈ పథకంద్వారా నియోజకవర్గంలో లబ్ధి చేకూరిన రైతులతో సమావేశం నిర్వహించారు..అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000లు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీలో భాగంగా చివరి విడతగా 6000 చొప్పున ఆత్మకూరు నియోజకవర్గం లో 34,223 మంది రైతులకు19 కోట్ల 59 లక్షల చెక్కును అందించారు.. కార్యక్రమంలో వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం.





నెల్లూరు పెన్ పవర్ మార్చి 13. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో మంచి నాయకత్వం ఉంది.బీద రవిచంద్ర. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ 3వ విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శాసనమండలి సభ్యులు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. వ్యవసాయ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవసాయ శాఖను వదిలేసింది. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు తగిన సమయంలో అన్నదాత సుఖీభవ ద్వారా నగదు అందించడం రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడే వ్యక్తి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గత వరదల సమయంలో ప్రజల కోసం కష్టపడ్డ వ్యక్తి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక్క పక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధిలో మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రం పరుగులు పెడుతుంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెల్లూరు రూరల్ నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా మూడు విడతలలో 10 కోట్ల రూపాయలను నేరుగా రైతులకు అందించడం చాలా సంతోషకరం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, గుండ్లపాలెం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీటీసీ నేరేళ్ల నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి సీనియర్ నాయకులు మల్లినేని వెంకయ్య నాయుడు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టిడిపి నాయకులు మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం శాంతారాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోట చంద్రశేఖర్





శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి ,13 : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి అర్ధనారీశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోట చంద్రశేఖర్ తిరుమల పద్మావతి అతిథి గృహంలో వైద్యం శాంతారాంను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు వినుకొండ ధనంజయ, వినుకొండ ఆనంద్, డి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

## భారీగా పాల్గొన్న మైనారిటీ సోదరులు



పలమనేరు,పెన్ పవర్, నియోజకవర్గ శాసన సభ్యులు అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక నమాజులో ఆయన పాల్గొన్నారు.ఆ అల్లా దయతో అందరూ కలసి మెలసి ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఇలా ఉండగా నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మైనారిటీ సోదరులు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆయన్ను ఆత్మీయంగా కలసి సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో పలువురు ముస్లిం మత పెద్దలతో పాటు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేశాలమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.









తిరుపతి/పెన్ పవర్/మార్చి 13 తిరుపతి నగర దేవత, భక్తుల కొంగుబంగారం శ్రీ వేశాలమ్మ ఆలయ నూతనపాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం మరియు అభినందన సభ అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిడాలర్స్‌దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆయన నూతన చైర్మన్ మరియు సభ్యులను అభినందించారు. ముందుగా వేశాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు,ఆలయ మర్యాదలతో ఆయనకు దుశ్శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయప్రాంగణంలోశాస్త్రోక్తంగా జరిగిన కార్యక్రమంలో నూతన చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారితో పాటు తిరుపతి కూటమి పార్లమెంట్ పరిధిలోని కీలక నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకమండలి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టిడిపి కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ అర్జున్ రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 13. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త సయ్యద్ మతీన్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. డాక్టర్ అర్జున్ రెడ్డి మతీన్ నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మతీన్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రమాదం కారణంగా ఇబ్బందుల్లో ఉన్న మతీన్ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో డాక్టర్ అర్జున్ రెడ్డి తన వంతు సహాయంగా మతీన్ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టసమయంలో తమ ఇంటికి వచ్చి పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ అర్జున్ రెడ్డి మతీన్ మరియు ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంతర్ కళాశాల క్రీడా పోటీలు ప్రారంభం

తాడేపల్లిగూడెం : యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్‌పర్సన్ ఎ.రవి నాయుడు పేర్కొన్నారు. 12వ అంతర్ కళాశాల క్రీడలు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ(సాప్) చైర్‌పర్సన్ ఎ.రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని సూచించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కె.ధనుంజయ రావు మాట్లాడారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సి.మధుమతి, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ బి.ప్రసన్న కుమార్, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ ఎస్.సూర్య కుమారి, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ ఎస్ఎస్.విజయ పద్మ పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు మార్చి 15 వరకు కొనసాగనున్నాయి. మొదటిరోజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఇంటి పన్ను చెల్లించకపోతే జప్తు చేస్తాం




వీరవాసరం :పెన్ పవర్, మార్చి, 13: వీరవాసరం పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్ను మొండి బకాయిలను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో జప్తు చేసే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి గురువారం అన్నారు. పంచాయతీ పన్నులు వసూలు చేయడంలో గత కొద్ది రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలంటూ డిపిఒ ఆదేశాలు ఇవ్వడంతో వసూళ్లలో పంచాయతీ అధికారులు నిమగ్నమైయ్యారు. ఈ క్రమంలో వీరవాసరం పాలిటెక్నిక్ కళాశాల రూ.87,38,93 పన్నును వీరవాసరం పంచాయతీ చెల్లించాల్సి ఉంది. దీంతో పన్ను చెల్లించాలంటూ పంచాయతీ అధికారులుపలు దఫాలుగా సంబంధిత యజమానిని సంప్రదిస్తున్నట్లు వారు తెలిపారు.

